# విజయం
అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం / మే 25 / 2023

https://vijayamdaily.com




# కాంగ్రెస్ మాటంటే మాటే



48వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం కల్లూరు మండలంలోని క్రిష్టయ్య బంజర, యజ్ఞ నారాయణపురం గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టగా మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ

➤ వివరాలు 02లో..

- మొదటి ఏడాదిలోనే బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ
- నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం
- హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్

(సత్తుపల్లి-విజయం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఆనాడు, ఈనాడు, ఏనాడు కూడా ఒక్కసారి ప్రజలకు మాటిచ్చిందంటే తప్పుకునేది లేదని, కష్టమైన, నష్టమైన ఇచ్చిన మాటను, ఇచ్చిన హామిలను అమలు చేసి తీరుతుందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని హామినిచ్చారు. అంతే కాకుండా నిరుద్యోగుల సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని హామినిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో



-నామ అధ్యక్షతన దిశ సమావేశం

- పలు కార్యక్రమాలకు హాజరు

# నేటి నుంచి ఎంపీ నామ పర్యటన

ఖమ్మం, మే 24(విజయం న్యూస్):

బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఆయన వివి పాలెంలోని నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగే దిశ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి పై కమిటీ సభ్యులతో కలిసి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. నేలకొండపల్లి మండలం చెన్నారం, చంద్రుగొండ , ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో నామ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 26వ తేదీ శుక్రవారం ఖమ్మం, ముదిగొండ మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని, నామ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది..

## నేడు ఎంపీ నామ అధ్యక్షతన 'దిశ' కమిటీ సమావేశం

జిల్లా అభివృద్ధి, సమన్వయం, పర్యవేక్షణ (దిశ) కమిటీ సమావేశం ఖమ్మంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం (ఐడీవోసీ)లో గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని దిశ కమిటీ ఛైర్మన్ అయిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేటెడ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తమ తమ శాఖల సంపూర్ణ వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని నామ కోరారు. ఖమ్మం జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు తెన్నులు, పథకాల ప్రగతిపై సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అన్ని కేంద్ర పథకాలను ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమీక్షించి, నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని నామ చెప్పారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు,వాటి అమలు పురోగతిపై ప్రధానంగా సమీక్షించడం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని నామ నాగేశ్వరరావు తెలిపారు.

# ఎమ్మెల్యే కందాళకు అభినందనల వెల్లువ

- అంతర్ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు
- రైతుల భూములకు ఇబ్బందులు లేకుండా కాలువ నిర్మాణం
- రైతులను కాపాడిన పాలేరు ఎమ్మెల్యే కందాళ
- రైతుల పక్షపాతి అంటూ కితాబు
- రైతుల సంక్షేమమే నా లక్ష్యమన్న పాలేరు ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి (తిరుమలాయపాలెం), మే 24(విజయం న్యూస్):

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లాకు వరప్రధాయని అయిన సీతారామప్రాజెక్టును భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం నుంచి పాలేరు జలాశయం వరకు నిర్మాణం చేస్తూ ఉండగా పాలేరు నియోజకవర్గంలో జరిగే కాలువ నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు. 2లో..



# మచ్చలేని మహానేత గిరిప్రసాద్

## వర్ధంతి సభలో భాగం హేమంత్ రావు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):

తుదిశ్వాస వరకు నిబద్ధతకు, పట్టుదలకు కట్టుబడి పేదల అభ్యున్నతి కోసం కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన గిరిప్రసాద్ మచ్చలేని మహానేత అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. 2లో..

# ఎమ్మెల్యే కందాళకు అభినందనల వెల్లువ



మొదటి పేజీ తరువాయి..

అరకొర రైతులకు ఉన్న కాస్త భూమి కొల్పోతే నిలువునీడ లేకుండా పోతామని బాధిత రైతులు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి చెప్పడంతో ఆలోచన చేసిన పాలేరు ఎమ్మెల్యే రైతులకు న్యాయం చేస్తానని గతంలో మాటిచ్చారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, అర్థికశాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, భారీ నీటిపారుదల శాఖ మంత్రులతో మాట్లాడిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అండర్ గ్రౌండ్ కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ ఇప్పించేలా ప్రయత్నం చేశారు. అంతర్ కాలువ నిర్మాణం వల్ల రైతులు ఆ భూమిలో పంటలను సాగు చేసుకోవచ్చు. దీంతో ఆ సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసిత రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అందుకు ప్రయత్నం చేసి సక్సెస్ సాధించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. రైతులందరు ధన్యవాదాలు చెబుతున్నారు. ఆయన రుణం తీర్చలేనిదని అంటున్నారు.

## ఎమ్మెల్యేకు ఘనసన్మానం

కోట్ల రూపాయల విలువచేసే వందల ఎకరాల భూములను కోల్పోకుండా కాపాడి రైతుల పక్షపాతిగా నిలిచిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ని సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తిరుమలాయపాలేం మండలం బీరోలు గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాలేరు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో నిర్మాణం జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు ప్యాకేజీ-16లో రైతులు రైతుల కలలో ఆనందం చూడడం నాకు ఎంతగానో సంతృప్తి కలిగించిందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనన్నారు. సీతారామ ప్రాజెక్టు జిల్లాకు వరప్రదాయని అని, ఆ ప్రాజెక్టు ద్వారా లక్షలాధి ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుంటాయని అన్నారు.

# మచ్చలేని మహానేత గిరిప్రసాద్



మొదటి పేజీ తరువాయి..

. తెలంగాణ సాయుధ పోరాటంలో దళ కమాండర్ గా వీరోచిత పోరాటాన్ని నిర్వహించి పాల్వంచ ఏరియాలో వేలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన మహోన్నతుడు గిరిప్రసాద్ అని తెలిపారు. గిరిప్రసాద్ 26వ వర్ధంతి సభ బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. సభకు ముందు పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గిరిప్రసాద్ విగ్రహం వద్ద సిపిఐ పతాకాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. సభలో హేమంతరావు మాట్లాడుతూ ఎగువ మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన గిరిప్రసాద్ విద్యార్థి దశలోనే సాయుధ పోరాటం పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించిన గిరిప్రసాద్ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా, ఖమ్మం శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా పని చేశారన్నారు. .పట్ల స్పష్టమైన అవగాహన కలిగి పరిష్కార మార్గాన్ని చూపగలిగిన రాజకీయ నేతల్లో గిరిప్రసాద్ ఒకరని ఆయన తెలిపారు. 1980. దశకంలో గిరిప్రసాద్ రాష్ట్ర రాజకీయాల్లో చుక్కానిలా వెలుగొందారని హేమంతరావు తెలిపారు. మత రాజకీయాలను దాని ప్రమాదాన్ని ముందే పసిగట్టి మతోన్మాద ప్రమాదాన్ని ప్రజలకు వివరించే వారని ఆయన తెలిపారు. రాజకీయాల్లో ధన ప్రభావాన్ని సైతం ముందే పసిగట్టి అందుకు సంబంధించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రయత్నించే వారన్నారు. మతోన్మాదం ముంచుకొచ్చి దేశానికి ప్రమాదం ఏర్పడిన ప్రస్తుత తరుణంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిలబడి పోరాడడమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు సంసిద్దులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్కో జానిమియా, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు, మల్లేష్, రావి శివ రామకృష్ణ, నాయకులు పాటి అప్పారావు, యానాలి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కోరం

(ఇల్లందు-విజయం న్యూస్)

మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య బుధవారం ఇల్లందు మండలం,వీరాపురం కు చెందిన ఈసాల వెంకటయ్య(లేట్)భద్రమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలు అందజేసి నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్, సనప సోమేష్,నాయకులు మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం,గుగ్లోత్ నాగార్జున, హరి సింగ్ నాయక్, రావూరి సతీష్,కుంటా రాజు,ప్రసన్న కుమార్ యాదవ్, అజ్జు భాయ్, బండి ఆనంద్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మాటంటే మాటే

మొదటి పేజీ తరువాయి..

జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు అందిస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడారు. యువత భవిత, అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ విధానం. తెలంగాణ విద్యార్థి నిరుద్యోగులకు అండగా ఉండేందుకే నిరుద్యోగ డిక్లరేషన్ రూపొందించామని తెలిపారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తామని హామినిచ్చారు. విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పిస్తామన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75% రిజర్వేషన్ కల్పిస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపులు చేస్తామన్నారు. ప్రత్యేక చట్టంతో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేస్తామని, 18 ఏళ్లు పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేస్తామన్నారు. ప్రతి జిల్లాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ్ల పుల్లారావు, పోతురాజు నరేంద్ర, కల్లేపల్లి రమేష్, గోపాలరావు, మాలోతు హుస్సేన్ నాయక్, ఆఫ్రోజ్, మంగోతు నగేష్, చుక్కా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుటుంబాన్ని కాపాడుకుంటాం

**ప్రమాదబీమా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షుడు**

**(కూసుమంచి-విజయంన్యూస్)**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను కాపాడుకుంటామని, వారందరికి అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ భరోసా కల్పించారు. ప్రమాద శాత్తు చనిపోయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అందజేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం లో ఈ ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకునే ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని సభ్యత్వానికి ప్రమాద బీమా పథకాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. మన ఖమ్మం జిల్లాలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంను ముమ్మరంగా నిర్వహించిన విషయం మీ అందరికి తెలుసు అని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు చేసిన కూసుమంచి మండల కార్యకర్తలు ఇటీవల చనిపోవడం వల్ల, గంగబండతండా గ్రామంలోని వడ్డియా లాల్ సింగ్, ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పేరెల్లి లక్ష్మి లు చనిపోయారని, వారికి పార్టీ ప్రమాద బీమా పథకం నుంచి రూ. 2లక్షల చొప్పున చెక్కులను మంజూరు కాగా, వాటిని వారి కుటుంబ సభ్యులు వదిత్యా రంగమ్మ, పేరెల్లి కోటయ్య లకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఒక్కొక్కరికి రూ. 2లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పేద,బడుగు వర్గాల ప్రజలకు,కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని,ఇన్సూరెన్స్ కార్యక్రమం ప్రవేశ పెట్టిన ఏఐసీసీ అధినాయకత్వానికి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి,సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ కార్యక్రమం తీసుకొచ్చి చనిపోయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు చేదోడు కొంత ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందించటం మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గర్వకారణం అని అన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మట్టే గురవయ్య,ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్, పెండ్ర అంజయ్య, తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు, మంకెన వాసు,దాసరి వెంకన్న, వీరబద్రం, రామిరెడ్డి, రమేష్ రెడ్డి, మోహన్, మంచానాయక్, వెంకట్రావ్, సుందర్ నాయక్, పేరెల్లి ఆశోక్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు మేలు రకమైన విత్తనాలు అందించాలి

**చైర్మన్లు వీరమోహన రెడ్డి,వెంకట్ లాల్ సూచన**

**తల్లాడ మే24 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా వైరాలో కెవికె రైతు వేదికలో నకిలీ విత్తనాలు అరికట్టాలని పోలీసు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని వైరా సీఐ సురేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెం వీర మోహన రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు వెంకట్ లాల్ హాజరై వారు మాట్లాడుతూ వచ్చే వ్యవసాయ సీజన్లో మేలు రకం విత్తనాలు డీలర్లు అందించి రైతుల అభివృద్ధికి పాటుపడాలని సొసైటీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్ సంయుక్తంగా కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు దేశానికి రైతే వెన్నెముక అన్నారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ శాఖ అధికారులు,పోలీస్ శాఖ సిఐ సురేష్ సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లు,డీలర్లు పాల్గొన్నారు.

# విస్తృత ప్రచారం
# భారీ జన సమీకరణ

**సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**(ఖమ్మం-విజయం న్యూస్):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జూన్ నాలుగున జరగనున్న ప్రజాగర్జన సభకు ఖమ్మంజిల్లా నుంచి 300 బస్సులు పెద్ద సంఖ్యలో ఇతర వాహనాల ద్వారా ప్రజలు తరలనున్నట్లు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ప్రతి సిపిఐ కార్యకర్త బహిరంగ సభకు హాజరయ్యేవిధంగా కృషి జరుగుతుందన్నారు. ఖమ్మం నగరంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఖమ్మం టూటౌన్, వన్టన్ ప్రాంతంలోని పలు వార్డుల్లో పర్యటించి బహిరంగ సభకు తరలి రావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, పోడు భూములు సహా పలు సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని ప్రసాద్ తెలిపారు. 25 వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని ఆయన కోరారు. జిల్లా వ్యాప్త ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొంటారన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు కె. నారాయణ, చాడ వెంకటరెడ్డి, అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ పాల్గొంటారని ప్రసాద్ తెలిపారు. ప్రచార కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్ జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, సైదా, మోహన్ రావు, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్స్‌లో 3వ ర్యాంకు సాధించిన ఉమకు శుభాకాంక్షలు

**ఉమ మున్నూరుకాపు ముద్దుబిడ్డ కావడం సంతోషదాయకం:ఎంపీ రవిచంద్ర**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఉమను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులు,యువతకు హితవు పలికిన ఎంపీ రవిచంద్ర సివిల్స్‌లో 3వ ర్యాంకు సాధించిన ఉమాభారతికి రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆమె మున్నూరుకాపు ముద్దుబిడ్డ కావడం తమకు మరింత సంతోషాన్ని కలిగించిందన్నారు.ఆమె ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి,తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,పుట్టినగడ్డకు గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు. ఉమను ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకుని మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నతంగా ఎదగాల్సిందిగా విద్యార్థులు, యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు. ఉమ ఇంత గొప్ప విజయాన్ని అందుకునేందుకు స్ఫూర్తినిచ్చిన, ప్రోత్సహించిన ఆమె తండ్రి, నారాయణపేట ఎస్పీ నూకల వెంకటేశ్వర్లు,తల్లి శ్రీదేవి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు శుభాభినందనలు తెలిపారు.



# రైతులు పండించిన పంటల కొనుగోలు పూర్తి చేయండి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశించిన మంత్రి గంగుల**

**ఖమ్మం, మే 24(విజయం న్యూస్):**

జిల్లాల్లో రైతులు పండించిన పంటను ప్రణాళికాబద్ధంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల, బిసి సంక్షేమ శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగి, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరంలో 4.5 లక్షల రైతుల నుంచి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే



అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్ట పోవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ కి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోడౌన్లో భద్రపరచాలని, జిల్లాలో ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 105730.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్ మిల్లులు తప్పనిసరిగా ధాన్యం అన్లోడ్ చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. కొనుగోలు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదుచేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ సునీత, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యూలరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కల్పించాలి

**చెల్లింపులు చేసే విధంగా ప్రయత్నం చేయండి**

**ఖమ్మం, మే 24(విజయం న్యూస్):**

ప్రభుత్వ స్థలాల్లో నివాసం, వ్యాపార నిర్మాణాలు చేపట్టి రెగ్యులరైజ్ నిమిత్తం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి వెంటనే చెల్లింపులు చేసేలా అవగాహన పర్చి, చెల్లింపులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత తహశీల్దార్లు, ఆర్.డి.ఓ.లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉత్వర్వు నెం.59, కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జి.ఓ. 59 క్రింద దరఖాస్తు చేసుకొని పెండింగ్ చెల్లింపులపై సంబంధిత తహసీల్దార్లు క్షేత్ర సందర్శన చేయాలని, డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనదీకారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు. క్రమబద్ధీకరణతో సర్వ హక్కులు వస్తాయనే విషయాన్ని తెలియజేయా లన్నారు. బ్యాంకర్లు నిర్మాణాలు తదితర అవసరాలకు ఋణాలు అందజేస్తారనే విషయాన్ని వివరించాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా



అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని తెలపాలన్నారు. డిమాండ్ మేరకు చెల్లింపులు చేసి, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పూర్తి స్థాయిలో చెల్లింపులు చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర అవరతరణ దినోత్సవం రోజున పట్టాల పంపిణీ చేయడం జరుగుతు ందన్నారు. కళ్యాణలక్ష్మీ/ షాది ముబారక్ పెండిరగ్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే జాబితాను పంపాలన్నారు. పంచా యితీ సెక్రటరీల ద్వారా వివాహ ధృవీకరణ పత్రాలను వెంటనే జారీచేసేవిధంగా చూడాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరితగిన పూర్తయ్యేలా చూడాలన్నారు. లబ్ధి దారుల కేటాయింపు పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మిగిలి ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పట్టాల జారీ కి చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో సమా వేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు సత్యనారాయణ, రాంబాబు, వెంకటేశ్వరరావు, డి.టి రంజిత్, అధికారులు పాల్గొన్నారు.



# పార్టీ కార్యకర్తలకు అండగా బీపీ నాయక్

**తల్లాడ మే24 (విజయం న్యూస్)**

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కడుపులో పెట్టుకొని చూసుకోవడంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నాయకులు బీపీ నాయక్ ముందుంటారు. ఏన్కూర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు రెంటపల్లి నారాయణ అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన విషయం తెలుసుకొని వెంటనే వెళ్లి పరామర్శించి తన ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన నారాయణ త్వరగా కోలుకొని ప్రజాజీవితంలోకి మరల రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో బీపీ నాయక్ తో పాటు వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, ఏన్కూరు మండల అధ్యక్షులు నల్లబోతు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, ధనుష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# క్రీడా విజేతలకు సన్మానం

**ఏన్కూరు. మే 24 (విజయం న్యూస్)**

జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో ఏన్కూరు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు.కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులను గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించి, సన్మానించారు. వీరితోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు చిన్నబాబు,రమేష్, శ్రీరాములు, రామారావు, ప్రసాద్‌లను కూడా సన్మానించారు. సందర్భంగా ఎంపీపీ ఆరెంవరలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని క్రీడాకారులను ఉద్దేశించిఅన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఆరెం రామయ్య,పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, పూర్ణ కంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన జైల్ డిఐజి సూపరిండెంట్

**తల్లాడ మే24 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ నూతన దంపతులను వరంగల్ జైలు డిఐజి డాక్టర్ శ్రీనివాస్, ఖమ్మం జైల్ సూపర్ డెంట్ శ్రీధర్ ఆశీర్వదించారు మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గండు రాముడు



కుమార్తె గండు ఉమా (జైలు వార్డెన్)తో ఏలూరుకు చెందిన కాటూరి సురేష్ (జైలు వార్డెన్)కు ఇటీవల వివాహం జరిగింది గ్రామంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిఐజి, సూపర్ డెంట్ ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గండు రాముడు కుటుంబ సభ్యులు ఉన్నారు.